




నేడు సిపిఎం నెల్లూరు రూరల్ మహాసభ

భారీ ఏర్పాట్లు- వివిఎస్ఆర్ రాక

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి సిపిఎం నెల్లూరు రూరల్ 4వ మహాసభ నేడు జరగనుంది. స్థానిక జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే ఈ సభకు ముఖ్య అతిథిగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు హాజరవుతున్నారు. మహాసభల సందర్భంగా ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు ఏర్పాట్లు చేశారు. ముత్తుకూరు రోడ్డు, అపోలో సెంటర్, చిల్డ్రన్‌పార్కు, జెట్టి శేషారెడ్డి కళ్యాణ మండపం తదితర ప్రాంతాల్లో ఎర్ర తోరణాలు, జెండాలతో అలంకరించారు. మహాసభలో కార్యక్రమాలు సమీక్షించుకొని, భవిష్యత్తు కార్యక్రమాలకు రూపకల్పన చేస్తారు. నూతన కమిటీ ఎన్నిక జరుగుతుంది.



జెట్టి శేషారెడ్డి కళ్యాణ మండపం వద్ద మహాసభ ఏర్పాట్లు

కోవూరు టిడిపిలో ముష్టి యుద్ధాలు..!

కోవూరు నియోజకవర్గంలో తెలుగు తమ్ముళ్లు ముష్టి యుద్ధాలకు దిగుతున్నారు.. అధికారం, పెత్తనం కోసం సిగపట్లు పడుతున్నారు.. తొమ్మిదినెలలు కాకముందే వీధిన పడుతున్నారు... వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దంపతులు ట్రస్ట్‌పేరుతో సేవ చేస్తూ, మరింత సేవచేయడానికి రాజకీయాల్లో అడుగుపెట్టామని చెప్పుకుంటున్నారు. ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత కోవూరు నియోజ కవర్గంలో పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. వైసిపి నుంచి వచ్చిన నేతలు, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి సమీప బంధువులకు నియోజకవర్గం పెత్తనం అందచేశారనే విమర్శలు వస్తున్నాయి. బదిలీలు, పనులు, సెటిల్‌మెంట్‌లు అంతా వారే చూసుకుంటుండడంతో టిడిపి పాత తరం నేతలు అలకపూనారు. ఈ నేపథ్యంలో ఇటీవల తాడేపల్లిలో ఎంఎల్‌ఎ ప్రశాంతిరెడ్డి ఎదుటే నెల్లూరు నగరానికి చెందిన ఒక యువనాయకుడు, బుచ్చిరెడ్డిపాళెంకు చెందిన సీనియర్ నాయకులు బూతుల పురాణం అందుకొని కొట్లాటకు దిగినట్లు తెలిసింది. ఎంఎల్‌ఎ సర్దుబాటు చేసినా ఈ వ్యవహారాలు ఎంఎల్‌ఎకు తలనొప్పిగా మారాయి. ప్రజల్లో వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దంపతులకు ఉన్న మంచిపేరు దిగజారుతుందోనే ప్రచారం సాగుతోంది.

- ◆అధికారం, పెత్తనం కోసం సిగపట్లు
- ◆ఎంఎల్‌ఎ ఎదుటే ఇద్దరు నేతల కోట్లాట
- ◆దిగజారుతోన్న 'వేమిరెడ్డి' ప్రతిష్ట

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

కోవూరు నియోజకవర్గంలో నల్లపరెడ్డి కోటను ఢీకొని ఓ మహిళా నేత వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి విజయం సాధించారు. తొలిసారి రాజకీయాల్లో వచ్చినా ఆమె సేవలతో ప్రజల్లో కొంత మంచి పేరు తెచ్చుకుంది. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్కసారిగా నియోజకవర్గంలో పరిస్థితులు మారిపోయాయని తెలుస్తోంది. ఇసుక, గ్రావెల్, రియల్ ఏస్టేట్, ఉద్యోగులు బదిలీలు, రెవెన్యూ వ్యవహారాలు, అభివృద్ధి పనులు, సెటిల్‌మెంట్స్ అంతా కొందరు నేతల చేతుల్లో పెట్టారనే తెలుస్తోంది. వీరంతా ఇటీవల వరకు వైసిపిలో ఉండి, ఎన్నికలకు ముందు టిడిపిలోకి వచ్చిన వారే కావడం విశేషం. ఎప్పటి నుంచో పార్టీని నమ్ముకొని ఉన్న పార్టీ నేతలు, కార్యకర్తలను పూర్తిగా పక్కన పెట్టారనే విమర్శలు ప్రశాంతిరెడ్డి ఎదుర్కొంటున్నారు. నియోజకవర్గ అభివృద్ధి విషయంలో అటు అసెంబ్లీలో ఆమె గట్టిగానే మాట్లాడు తున్నారు మరో వైపు తమ ట్రస్ట్ ద్వార సేవ చేస్తు న్నారు. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పార్లమెంట్‌లో తన వాణి వినిపిస్తూనే, జిల్లా అభివృద్ధిలో మంచి పాత్ర నిర్వహిస్తున్నారు. కోవూరు నియోజకవర్గంలో జరుగుతోన్న అవినీతి, అక్రమాలు, జిల్లాలో మైనింగ్ వ్యవహారాలు వేమిరెడ్డి దంపతులు ప్రతిష్టను దిగజార్చుతున్నారనే అంతా ప్రచారం సాగుతోంది. కోవూరు నియోజకవర్గంలో తమ సమీప బంధువులకు అప్పగించారు. కోవూరు జెట్టి రాజగోపాల్‌రెడ్డి (గోపిరెడ్డి) బుచ్చిరెడ్డిపాళెం ఇటీవల వరకు అడపాల వంశీకృష్ణ చూస్తుండగా ఆయనకు మైనింగ్ బాధ్యతలు ఇచ్చినట్లు తెలిసింది. ప్రస్తుతం కోడూరు కమలాకర్‌రెడ్డి ఇక్కడ బాధ్యతలు చూస్తున్నారని చెబుతున్నారు. కొడవలూరు ముంగమూరు శ్రీహరిరెడ్డి, విడవలూరు మండలం, అడపాల శ్రీధర్‌రెడ్డి, ఇందుకూరు పేట కళ్యాణ్‌రెడ్డిలు బాధ్యతలు చూస్తున్నారని సమాచారం. ఈ నేపథ్యంలో అంతా ఈ నేతలే చక్కబెడుతున్నారు. వీరు మంచి చేసినా, చెడు చేసినా ఎంఎల్‌ఎ ప్రశాంతిరెడ్డి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. అధిష్టానం వద్ద తమకు ఉన్న పలుకుబడిని ఉపయోగించుకొని తాము ఏం చేయాలో అది చేసుకుపోతున్నారనే విమర్శలున్నాయి. కొద్ది నెలలుగా నేతల మధ్య విబేధాలు సాగుతున్నాయి..



వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి
ఎంఎల్‌ఎ- కోవూరు

ఇద్దరు నేతల బూతుపురణాలు, కొట్లాట..!

కోవూరు నియోజకవర్గంలోని బుచ్చిరెడ పాళెంకు చెందిన సీనియర్ రాజకీయ నాయకులు, నెల్లూరు నగరానికి చెందిన యువ నాయకులు ఇటీవల తాడేపల్లిలోని ప్రశాంతిరెడ్డి నివాసంలో గొడవక దిగినట్లు తెలిసింది. తమ ప్రాంతంలో ఏ ఒక్కటి మాకు తెలియడం లేదని, మున్సిపాలిటీ, పోలీసు, రెవెన్యూ, శాఖల్లో పనులతోపాటు, ఉద్యోగులు బదిలీల విషయంలోనూ మా మండలానికి ఏం తెలియడం లేదని, నెల్లూరు నుంచి వచ్చి ఇక్కడ రాజకీయాలు చేస్తున్నారంటూ వాదనకు దిగినట్లు తెలిసింది. మాకు ఏం గౌరవం లేదని మాట్లాడు తుండగా, నెల్లూరు నగరానికి చెందిన యువనాయకులు వివాదానికి దిగినట్లు తెలిసింది. ఆయన బూతులతో తిట్టడంతో, ఇద్దరు నేతలు ఒకరినొకరు నోటి కొచ్చినట్లు బూతు పురుణాలు అందుకున్నట్లు సమాచారం. ఒక దశలో ఇద్దరు కొట్లాడుకునేంత పనిచేశారని తెలిసింది. అక్కడే ఉన్న ఎంఎల్‌ఎ ప్రశాంతిరెడ్డి ఇద్దరు నేతలను సర్దుబాటు చేసినట్లు విశ్వసనీయ సమాచారం. ఆ సీనియర్ నాయకుడిని ఎంఎల్‌ఎ సున్నితంగా మంద లించినట్లు సమాచారం. "ప్రశాంతిరెడ్డి ఒక్కసారే ఎంఎల్‌ఎ ఇంక గెలవదు" అంటూ ఇతర ఎంఎల్‌ఎల వద్ద కొద్ది రోజులుగా మాట్లాడుతున్నావని, ఇది మంచి పద్ధతి కాదని చెప్పినట్లు సమాచారం. నేను ఎవరికి చెప్పలేదని, అలా మాట్లాడలేదని ఆయన చెప్పినా ఎంఎల్‌ఎ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. అటు తరువాత అక్కడ నుంచి ఇద్దరు నేతలు తప్పుకున్నారు. ఈ వ్యవహారం కోవూరు టిడిపిలో తీవ్ర చర్చసాగుతోంది. ఇదిలా ఇలానే కొనసాగితే ఆపార్టీ పరిస్థితి మున్ముందు దిగజారే పరిస్థితులుంటాయని ఆపార్టీ నేతలు తలలు పట్టుకుంటున్నారు.



బీద రవిచంద్రకు గజమాలతో సత్కరిస్తున్న అభిమానులు

'బీద'కు ఘన స్వాగతం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌కు రుణపడి ఉంటానని, పార్టీ బలోపేతానికి కృషి చేయడంతోపాటు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తానని ఎంఎల్‌సి బీద రవిచంద్ర అన్నారు. శనివారం ఆయన నగరానికి వచ్చారు. అభిమానులు, పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. క్రేన్ సహాయంతో భారీ గజమాల వేశారు. పెద్ద ఎత్తున అభినందనలు తెలిపారు. పెద్దఎత్తున బాణసంచా కాల్చారు. కేక్ కట్‌చేయడంతోపాటు, మిఠాలు పంచిపెట్టారు. సమావేశంలో వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్, నుడా చైర్మన్ కోటంరెడ్డి.శ్రీనివాసులు రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, టిడిపి నెల్లూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి, తాళ్లపాక అనురాధ, కోటంరెడ్డి. గిరిధర్ రెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి జన్ని రవణయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ సేవలు సులభతరం

నెల్లూరు :ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పురపాలక పట్టణ అభివద్ధి శాఖ రూపొందించిన పురమిత్ర యాప్ ద్వారా ఆన్లైన్ సేవలు సులభతరం అవుతాయని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ వై.వో నందన్ తెలిపారు. పురమిత్ర మొబైల్ యాప్ ను గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ.నారా. చంద్రబాబు నాయుడు గారు శనివారం ప్రారం భించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి యాప్ పనితీరును వివరించారు. డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, రెవెన్యూ అధికారి ఇనాయతుల్లా, సిబ్బంది పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత సమాజం కోసం కృషి : కలెక్టర్

ప్రజాశక్తి -నెల్లూరు :ప్రజలందరి సంపూర్ణ సహకారంతోనే స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యం నెరవేరుతుందని కలెక్టర్ ఆనంద్ అన్నారు. శనివారం నగరంలోని తడికల బజార్ సెంటర్లో స్వర్ణాంధ్ర కార్యక్రమాల్లో కలెక్టర్ ఆనంద్, మున్సిపల్ కమిషనర్ సూర్య తేజ పాల్గొన్నారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ వలన కలిగే నష్టాలను ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతి నెల మూడో శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు నిర్వహించి ప్రజ లకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, పంచాయతీల్లో ప్రజలను భాగ స్వామ్యం చేస్తూ ప్లాస్టిక్ వాడకం నిషేధంపై అవగాహన కార్యక్రమాలు పెద్దఎత్తున నిర్వహిస్తున్నారు. జిల్లాలో 2వలక్షలమంది ప్రజలందరూ స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యాల సాధనకు కృషిచేస్తేనే స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ నెల్లూరు లక్ష్యం నెరవేరుతుందన్నారు. అన్నివార్డుల్లో 50మంది 100మంది ప్రజలను భాగస్వా మ్యం చేస్తూ



ప్లాస్టిక్ నివారణపై ప్రతిజ్ఞ చేయిస్తున్న కలెక్టర్ ఓ ఆనంద్

'అగ్రిగోల్డ్' ఆస్తులు దోచుకుంటున్నారు..

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ఉదయగిరి నియోజకవర్గం, వరికుంటపాడు మండలంలో సిఐడి జప్తు చేసిన అగ్రిగోల్డ్ భూముల్లో అక్రమంగా యూకలిప్టస్ చెట్లను నరికి, తెలుగుదేశం నాయకులు సొమ్ము చేసుకుంటున్నారని, ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేసి, దోచుకు తింటుంటే అధికారులు కళ్ళు మూసుకుంటున్నారని వైసిపి జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి విమర్శించారు. శనివారం ఎంఎల్‌సి పి. చంద్రశేఖర్‌రెడ్డి, మేకపాటి మురళీ, ఉదయగిరి ఇన్‌ఛార్జ్ మేకపాటి రాజగోపాల్‌రెడ్డితో కలిసి ఆ ప్రాంతంలో పర్యటించారు. మండలంలోని కనియంపాడు గ్రామంలో పర్యటించడానికి వెళ్లిన నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. నాయకులు వెళ్లి భూములను పరిశీలించారు. అనంతరం కాకాణి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ అగ్రిగోల్డ్ భూములను టిడిపి నేతలు, ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్ అనుచరులు దోచుకుంతింటున్నారని విమర్శించారు. అధికారులు వత్తాసు పలకడం శోచనీయమన్నారు. అగ్రిగోల్డ్ భూములను జప్తు చేసిన సిఐడి విభాగంలో కూడా ఏమాత్రమూ చలనం లేకపోవడంతో, పోలీసులు మిన్న కుండిపోయారన్నారు.



తహశీల్దారుకు వినతిపత్రం అందజేస్తున్న వైసిపి నేతలు

ఎంఎల్‌సి 'బీద'కు అభినందనలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :జిల్లా జాతీయ కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్‌కు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంఎల్‌సిగా అవకాశం కల్పించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తోటపల్లిగూడూరు మండల టిడిపి సీనియర్ నాయకులు మన్నెం జితేంద్ర గౌడ్, బీద రవిచంద్ర యాదవ్‌ను కలిసి అభినందనలు తెలిపారు. నెల్లూరు జిల్లా టిడిపి అధ్యక్షుడి గా, రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షుడిగా, ఆంధ్రప్రదేశ్ ఆ క్వా అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పనిచేసిన అ నుభవం కూడా రవి చంద్ర యాదవ్ కు ఉందని జితేంద్ర గౌడ్ పేర్కొన్నారు. బీదను కలిసినవారిలో టిడిపి నాయకులు బొమ్మి సురేంద్ర, కొణ తం రఘుబాబు, ముత్యాలు శ్రీనివాసులు ఉన్నారు.

యాచకులకు కౌన్సెలింగ్

వలేటివారిపాలెం :మండలంలోని మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం ఆవరణంలో యాచక వత్తి చేస్తున్న పలువురికి వలేటివారిపాలెం పోలీసులు కౌన్సిలింగ్ నిర్వహించారు. పోలీసులు యాచకుల వద్దకు వెళ్లి తల్లిదండ్రులు తమ పిల్లలను యాచక వత్తి చేయిస్తున్నట్లు గుర్తించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలలకు పంపి చక్కగా చదివించుకోవాలని, చదువు వల్ల కలిగే ప్రయోజనాలను వారికి పోలీసులు క్షుణ్ణంగా వివరించారు. ఏఎస్ఐ పి బ్రహ్మయ్య, సుభాని, దేవస్థానం సిబ్బంది ఉన్నారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరు టిఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం పరీక్షలకు 453 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 26 మంది గైర్హాజరయ్యారని ప్రిన్సిపాల్ నాగూర్ వలి తెలిపారు. ఈ పరీక్షా కేంద్రాన్ని సిట్టింగ్ స్క్వాడ్ అధికారి బి. హనుమంతరావ సందర్శించి బోర్డు నిబంధనల మేరకు పరీక్షలు జరుగుతున్నాయని వారి నివేదిక లో తెలియ చేసారన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ , డిపార్ట్మెంటల్ అధికారి కెవి.నరసింహం పరీక్షలు నిర్వహించినట్లు చీఫ్ సూపరింటెండెంట్ షేక్ నాగూర్ వలి తెలిపారు.

బ్యాంకు రుణాలపై అవగాహన

ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరు ఎస్‌బిఐ రీజనల్ ఆఫీస్ ఆధ్వర్యంలో కందుకూరు స్వర్ణ ప్యాలస్ ఫంక్షన్ హాలులో డ్వాక్రా సంఘాల మహిళలకు డ్వాక్రా రుణాలపై శనివారం అవగాహన కల్పించారు. ముఖ్య అతిథిగా డిప్యూటీ జనరల్ మేనేజర్ కష్ణ కుమార్ పాల్గొని డ్వాక్రా మహిళలకు 20 కోట్ల చెక్కు అందిం చారు. బి ప్రభ ,రీజనల్ మేనేజర్ సూర్య ప్రకాష్ ,చీఫ్ మేనేజర్ రామకష్ణ ,మెప్మా సిఎంఎం సంపత్, ఇతర బ్యాంక్ మేనేజర్లు పాల్గొన్నారు.

ఇళ్ల మధ్య నిర్మించిన

సెల్‌టవర్‌ను తొలగించాలి : సిపిఎం



నెల్లూరు రూరల్లోమాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

ప్రజాశక్తి-నెల్లూరు : గలసమిట్ట ఇళ్ల మధ్యలో నిర్మించిన సెల్ టవర్ ను వెంటనే తొలగించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్. తెలిపారు. సిపిఎం నెల్లూరు రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో జరుగుతోన్న ప్రజా చైతన్య యాత్ర 8వ రోజు పర్యటనలలో భాగంగా నెల్లూరు రూరల్ మండలం కొత్త వెల్లంటి గ్రామానికి చేరుకుంది. గలసమిట్ట ఇళ్ల మధ్య నిర్మించిన సెల్ టవర్ ను, గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, మధ్యాహ్న భోజనం సెంటర్‌ను, సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం. రమేష్‌తో కలిసి నాయకులు పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరు రూరల్ మండలంలో 8 రోజులుగా పర్యటనలు జరుగుతున్నాయన్నారు. అనేక సమస్యలను గుర్తించారన్నారు. కొత్త వెల్లంటి గ్రామంలో గలసమి ట్టలో ఇళ్ళ మధ్యలో సెల్ టవర్ ను నిర్మించడం వల్ల సెల్ టవర్ నుంచి వస్తున్న రేడియేషన్ ప్రభావంతో ఇక్కడ నివసిస్తున్న వారు కిడ్నీ వ్యాధులకు అనేక రకాల రోగాల బారిన పడుతున్నారన్నారు. కాబట్టి ఇళ్ల మధ్యలో నిర్మించిన సెల్ టవర్ ను వెంటనే తొలగించాలని తెలిపారు.నరసింహకొండ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని, మొగల్లపాలెంలో నూతనంగా నిర్మించిన షటిల్, బ్యాడ్మింటన్, ఇండోర్ స్టేడియాలను వెంటనే క్రీడాకారులకు అందుబాటులోకి తేవాలని అన్నారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆలూరు తిరుపాలు, మండల కార్యదర్శి పూడిపర్తి జనార్ధన్, మండల కమిటీ సభ్యులు ఎం.వి రమణ, పర్చూరు ప్రభాకర్, శ్రీపతి దయాకర్, మరిమేసి కామాక్షయ్య, గంగాల వెంకట రమణయ్య, జడ వెంకటేశ్వర్లు, కొర్రా చిన్న అంకయ్య,

కొనసాగుతున్న ప్రజా చైతన్య యాత్రలు

సాదేపల్లి ఏడుకొండలు, కాకాణి వెంకటేశ్వర్లు, కవిలి సురేష్, గిరిబాబు, మోహన్ పాల్గొన్నారు.



29వ డివిజన్‌లో..

29వ డివిజన్‌లో..స్థానిక 29వ డివిజన్ సుభాష్ చంద్రబోస్ నగర్ ప్రాంతంలో స్థానిక సిపిఎం శాఖ ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్రలు నిర్వహించారు. శనివారం నిర్వహించిన ప్రజాచైతన్య యాత్ర కార్యక్రమంలో స్థానిక ప్రజలు అనేక సమస్యలను సిపిఎం పార్టీ దష్టికి తీసుకువచ్చారు. ప్రధానంగా అర్హులైన వారు అనేకమందికి పెన్షన్లను రద్దు చేశారని, అలాగే ఇళ్ల స్థలాలు ఇవ్వాలని తెలిపారు. సిపిఎం నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం పెంచిన కరెంటు చార్జీలను తగ్గించాలని, అలాగే స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేయవద్దని, సైడు కాలువలు శుభ్రం చేయాలని, పారిశుధ్య నిర్వహణ సక్రమంగా నిర్వహించి దోమల నివారణ చర్యలు చేపట్టాలన్నారు. ఈ ప్రాంతాల్లో ఫాగింగ్ మిషన్ ను తిప్పాలని, అలాగే అర్హులైన వారందరికీ పెన్షన్లను ఇవ్వాలని, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, ఈ అన్ని సమస్యల పరిష్కారానికై సచివాలయాలు మున్సిపల్ కార్పొరేషన్ వద్ద ధర్నాలు నిర్వహిస్తామన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు ,రూరల్ కమిటీ సభ్యులు రఫీ అహ్మద్, సంపత్ కుమార్ ,స్థానిక శాఖ కార్యదర్శి డి రాజా ,మహిళా శాఖ కార్యదర్శి షేక్ జాకిర, సిపిఎం పార్టీ నాయకులు గౌస్ పీర్, అఖిల్ ,తిమ్మయ్య ,రమణమ్మ ,పోలయ్య పాల్గొన్నారు.

38వ డివిజన్‌లో :స్థానిక 38వ డివిజన్ లో సిపిఎం జనచైతన్య యాత్ర నిర్వహించారు. సిపిఎం రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా స్థానిక సిపిఎం శాఖ సభ్యుల సహకారంతో సిపిఎం జన చైతన్య యాత్రలు చేపట్టారు. సిపిఎం శాఖ సభ్యులు డివిజన్ లో తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రజా సమస్యలు తెలుసు కున్నారు. సిపిఎం రూరల్ కమిటీ సభ్యులు నందిపాటి మాలకొండయ్య, 38వ డివిజన్ శాఖ కార్యదర్శి వై. ఈశ్వరయ్య, పార్టీ సభ్యులు కె. ఏడుకొండలు, కె. రమణయ్య, కె. పసుపు లేటి వెంకటేశ్వర్లు, యు.గోపాల్ సహాయ సభ్యులు, ఈ. మస్తానయ్య, వై. నాగరాజు పాల్గొన్నారు.

20,21 వ డివిజన్లో ప్రజా చైతన్య యాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సమస్యల పరిష్కారం కోరుతూ సచివాలయంలో అడ్మిన్లకు వినతి పత్రాలు అందజేశారు. జిల్లా సిపిఎం కారదర్శివర్గ సభ్యులు మాదాల. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. స్థానిక సమస్యలను అడ్మిన్‌కి వివరించారు. 20వ డివిజన్ సిపిఎం కార్యదర్శి ఎన్. రమణయ్య, 21వ కార్యదర్శుల సిహెచ్.రత్నం, ఏ. శ్రీనివాసులు, 20,21, డివిజన్ పార్టీ సభ్యులు, జి. దేవ సహాయం, కదిరి వేలు,ఏ. మనీ,ఆర్. మోహన్,డి. శ్రీనివాసులు, పి. శ్రీను, టి. గోపి కె.వి.పి.ఎస్ జిల్లా అధ్యక్షులు రఘురామయ్య ,ఎస్. రమణ య్య.ఎం., గురవయ్య,ఎస్‌డి. జావీద్ ఉన్నారు.

24వ డివిజన్‌లో : సిపిఎం ఆధ్వర్యంలో 24వ డివిజన్లో జరుగుతున్న ప్రజా చైతన్య యాత్ర లో భాగంగా సుందరయ్య నగర్ లోని సిడి బ్లాక్ శాఖలో శనివారం గ్రూప్ సమావేశాలు నిర్వహించారు.స్థానిక ప్రజలు తమ నివాస ప్రాంతాలల్లో ఎదుర్కొంటున్న పలు సమస్యలను నాయకుల దృష్టికి తీసుకొచ్చారు. నాయకులువీర్ల శ్రీనివాసులు కే సురేష్ ఎన్ మల్లికార్జున్ సిహెచ్ మల్లికార్జున్,శ్రీనివాసులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ నగర్‌లో:రూరల్ 30వ డివిజన్ కొత్తూరు వైయస్సార్ నగర్‌లో స్థానిక శాఖ ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్రలు నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలు తెలుసుకున్నారుఖ కార్యదర్శి కండె కోటేశ్వరరావు చిన్న భయ్యా, రాజా ,పెంచలయ్య, పెంచలమ్మ,వెంకటమ్మ, బుజ్జమ్మ ఉన్నారు.

6,7 డివిజన్‌లో.. 6,7 డివిజన్ ప్రాంతంలో సిపిఎం శాఖ సభ్యుల సహకారంతో మౌలా సాహెబ్ వీది, సర్వేపల్లి కాలువ కట్ట రోడ్డు ప్రాంతంలో విద్యుత్తు స్థంభాలకు ఉన్న ప్రధాన వైర్లు, సర్వీసు వైర్లు ప్రజలకు తగిలేవిధంగా క్రిందకు వేలాడుతున్నాయన్నారు. విద్యుత్ సబ్‌స్టేషన్ అధికారికి వినతిపత్రం అందజేశారు.

పొగాకు వేలం కేంద్రంలో పరిశీలన

ప్రజాశక్తి-కందుకూరు : పొగాకు బోర్డు తేలిక నెలల ప్రాంతీయ అధికారి ఎమ్. లక్ష్మణరావు కందుకూరు - 1 వేలం కేంద్రాన్ని శనివారం సందర్శించి వేలం ప్రక్రియని పరిశీలించారు. రైతులతో మాట్లాడుతూ అమ్మకాలు ప్రారంభ దశలో ఉన్నందున వేలం లో అమ్ముడుపోయే గ్రేడ్ లను మాత్రమే వేలానికి తీసుకొని రావాలన్నారు. గ్రేడ్ ల వారీగా మార్కెట్ ఉన్నందున గ్రేడ్ లు సరిగా చేసుకొని గ్రేడ్ ల వారీగా బేళ్ళు తీసుకొని రావాలని సూచించారు. సిబ్బందితో సమావేశమై వేలం ప్రక్రియ సజావుగా సాగడానికి తగు సూచనలు చేశారు. వేలం నిర్వహణాధికారి ఎమ్ కిరణ్ ఉన్నారు.



కందుకూరులో వేలంను పరిశీలిస్తున్న ఆర్ఎం లక్ష్మణరావు

ఫోక్సో చట్టంపై అవగాహన

ప్రజాశక్తి-కందుకూరు :మండల న్యాయ సేవాధికార సంస్థ, కోర్టు వారి ఆధ్వర్యంలో కందుకూరులోని వివేక డిగ్రీ కళాశాలలో శనివారం ఫోక్సో చట్టంపై అవగాహన కల్పించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సీనియర్ న్యాయవాది కోటయ్య మాట్లాడుతూ 18 ఏళ్లలోపు బాల బాలికల రక్షణ కోసం ఫోక్సో చట్టము 2012లో వచ్చిందన్నారు. అనంతరం 2019 వ సంవత్సరం కొన్ని కఠినమైన నిబంధనలతో చట్టంలో మార్పులు తెచ్చారని తెలిపారు. కందుకూరు బార్ అసోసియేషన్ సభ్యులు సంపత్ ర్యాగింగ్ వల్ల జరిగే దుష్పరిణామాలను వరించారు. న్యాయవాది పంతగాని వెంకటేశ్వర్లు మాట్లాడారు. వివేకా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అబూరి వెంకటేశ్వర్లు ఉన్నారు.

ప్రజా సమస్యలు వెలికితీత..

వీక్షణం

ప్రజాశక్తి-నెల్లూరు : సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జిల్లా కమిటీ సూచనల మేరకు రూరల్,నగర నియోజకవర్గాలల్లో ఈ నెల8వ తేది నుంచి ప్రజా చైతన్య యాత్రలు జరుగుతున్నాయి. పలు ప్రజా సమస్యలను సిపిఎం నాయకుల దృష్టికి ప్రజలు తీసుకొస్తున్నారు. ఇంటర్ పరీక్షలు ముగిశాయి. పది పరీక్షలు 17వ తేది నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థుల్లో పరీక్షల ఫీవర్ కనిపిస్తుంది.రూరల్ నియోజకవర్గం పరిధిలో పలు అభివృద్ధి పనులకు అధికార పార్టీ ఎంఎల్‌ఎ శ్రీకారం చుట్టారు. ఇటీవల కాలంలో రూరల్, నగర నియోజకవర్గాల పరిధిలో చిన్న చిన్న వివాదాలు హత్యలు చేసుకొనే స్థాయికి చేరుకుంటున్నాయి. విచ్చలవిడిగా మద్యం సేవించడం, పోలీసులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తుంటం వల్ల ఇటువంటి ఘటనలు చోటుచేసుకుం టున్నాయంటున్నారు. టిడిపి నాయకులు బీద రవిచంద్ర రెండవ సారీ శాసనమండలి సభ్యులుగాఎన్నికయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంజిల్లాలోని పలుచట్లో జరిగింది.

పుస్తక మహోత్సవం ప్రారంభం

ప్రజాశక్తి-నెల్లూరు : పట్టణంలోని ప్రజాశక్తి బుక్ హౌస్ ఆధ్వర్యంలో శనివారం నగరంలో పుస్తక మహోత్సవం నిర్వస్తున్నారు. ఈ పుస్తక మహోత్సవాన్ని మాజీ ఎంఎల్‌సి విటపు బాలసుబ్రమణ్యం శనివారం లాంఛనంగా ప్రారంభించారు. వారం రోజుసుల పాటు ఈ మహోత్సవం జరగనుంది. ఈ సందర్భంగా విటపు బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ నెల్లూరు వాసులకు పుస్తకాలపై ఉన్న ఆసక్తిని ఎప్పటికప్పుడు గ్రహిస్తూ ప్రజాశక్తి వారు అనేక పుస్తకాలను పబ్లిష్ చేస్తున్నారన్నారు. వీటికి సంబంధించిన పుస్తకాలను అందుబాటులో ఉంచుతున్నారని తెలిపారు. దీంతో పాఠకులు సఫలీకృతం అవుతున్నారని అభినందించారు.. నెమ్మి నీలం అనే శీర్షిక గల పుస్తకం విశిష్టతను తెలియచేస్తూ అందరు ఆ పుస్తకం చదవాలని సూచించారు.వారం రోజులు పాటు జరిగే ఈ పుస్తక మహోత్సవ కార్యక్రమ అవకాశాన్ని యువత అందిపుచ్చుకోవాలని సందేశమిచ్చారు కార్యక్రమంలో ప్రజాశక్తి కన్వీనర్ కె కోటేశ్వరరావు, బుక్ హౌస్ ఇన్‌ఛార్జి అరుణ, కరుణ, రషీద్, నరసింహ పాల్గొన్నారు.



పుస్తక మహోత్సవాన్ని ప్రారంభిస్తున్న మాజీ ఎంఎల్‌సి విటపు బాలసుబ్రమణ్యం



కొండాయిపాలెం గేటు సెంటర్‌లో..

ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలి

ప్రజాశక్తి -నెల్లూరు :ప్లాస్టిక్ వాడకం మన ఆరోగ్యంతో పాటు పర్యావరణా నికి కూడా అత్యంత హానికరమని, ప్లాస్టిక్ వినియోగం క్యాన్సర్‌కు కారణమని మున్సిపల్ కమిషనర్ సూర్య తేజ అన్నారు. నగరంలోని 54 డివిజన్లలో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పించినట్లు చెప్పారు. ప్లాస్టిక్ కవర్లు, డిస్పోజబుల్ గ్లాసులు భూమిలో కరగవని, వీటిని కాల్చితే ఆ గాలి పీలిస్తే క్యాన్సర్ ప్రబలుతుందని ప్రజలకు అవగాహన కల్పించారు.

కలెక్టరేట్‌లో : రాష్ట్ర ప్రభుత్వం పిలుపు మేరకు ప్రతినెల మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్‌లో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాలను డిఆర్‌వో ఉదయ భాస్కర్‌రావు, ఏవో విజయకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

విద్యుత్తు భవన్‌లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా విద్యుత్ భవన్ లో శ్రమదానం చేసి పరిసరాలను పరిశుభ్రం చేశారు. జిల్లాలోని అన్ని విద్యుత్ కార్యాలయలలో ఈ కార్యక్రమం నిర్వహించారు. కొండాయపాళెం లోని నగర పాలక ప్రాథమిక పాఠశాల లో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యం భాస్కర్ రావు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని 20 వ డివిజన్ కార్పొరేటర్ చేజర్ల మహేష్ బాబు ప్రారంభించారు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం కార్యాలయ సిబ్బంది మండలంలోని గ్రామ కార్యదర్శిలు తో ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాల కోరారు. ఎంపిడిఒ రత్నజ్యోతి , ఈవోపిఆర్‌డిఈ ఓబులేష్, గ్రామ కార్యదర్శి లు,ఎన్ఆర్ఈజీఎస్ కార్యాలయ సిబ్బంది, డి ఎల్ డి ఓ పి కష్ణ మోహన్ స్వచ్ఛభారత్ మండల రిసోర్స్ కోఆర్డినేటర్ మెడబలిమి రమణయ్య పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని ఓగూరు గ్రామ పంచాయతిలో స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా ప్రతినెలా మూడో శనివారం ఏర్పాటు చేసిన స్వచ్ఛభారత్‌లో భాగంగా ఈరోజు ప్లాస్టిక్ నిషేధం పైన గ్రామ సభ నిర్వహింహిచారు. ఎంపిడిఒ పి రత్న జ్యోతి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి రెడ్డయ్య,ఆర్డబ్ల్యూఎస్ అండ్ ఏస్ సి శ్రీనివాస్, ఆర్డబ్ల్యూఎస్ డీఈ షేక్ నాయబ్ రసూల్ ,జేఈ కే హనుమంతరావు ,స్వచ్ఛ భారత్ మండల రిసోర్స్ కోఆర్డినేటర్ మెడబలిమి రమణయ్య ఉన్నారు.



కందుకూరు టిఆర్ఆర్‌లో..

'టిఆర్ఆర్'లో స్వచ్ఛాంధ్ర

పట్టణంలోని టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఎపి ప్రభుత్వం స్వర్ణాంధ్ర- 2047 దార్శనిక పత్రం ఆధారంగా ముఖ్యమంత్రి పిలుపు మేరకు ప్రతి నెలా మూడో శనివారం ప్రభుత్వ కార్యాల యాల్లో స్వర్ణాంధ్రను సాధించడానికి స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ఉన్నారు. గత నెల ఈ కార్యక్రమాన్నిపట్టణంలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించారని విద్యార్థులు తెలిపారు విద్యార్థులకు ఒకసారి వాడిపడేసే ప్లాస్టిక్ వ్యర్థాలతో వచ్చే అనర్థాలను ఇన్చార్జి ప్రిన్సిపాల్ డా.కె.సుజాత తెలిపారు. అనంతరం విద్యార్థులు, అధ్యాపకులు కలిసి ర్యాలీగా వెళ్లి అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఐక్యూఏసి కోఆర్డినేటర్ డా.పి.రాజగోపాల్ బాబు, అకాడమిక్ కోఆర్డినేటర్ డా.ఎన్.వి.శ్రీహరి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కోటపాటి నరేష్ రాజాఉన్నారు.

సైదాపురం :రాష్ట్ర ప్రభుత్వ పిలుపు మేరకు ప్రతి నెల మూడోవ శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛా ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం సైదాపురం మండల కేంద్రంలో హాస్పిటల్ కూడలి వద్ద వెలుగు సిబ్బంది మానవహారం ప్రదర్శించారు. అనంతరం హాస్పిటల్ కూడలి నుండి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ చేపట్టి దుకాణదారులకు ప్లాస్టిక్ వినియోగం నిషేధమని కాటన్ జ్యూటు వంటి సంప్రదాయాక సంచులు వాడాలని అవగాహనా కల్పించారు. ఎంపిడిఒ పురుషోత్తం శివ కుమార్ మాట్లాడారు.

వైసిపి ఐటి వింగ్ స్పోక్స్ పర్సన్‌గా 'పూసపాటి'

ప్రజాశక్తి-కందుకూరు : వైసిపి అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు స్టేట్ ఐటి వింగ్ ఆఫీషియల్ స్పోక్స్ పర్సన్‌గా కందుకూరుకి చెందిన పూసపాటి జగన్ మోహన్ రెడ్డిని నియమిస్తూ ఆ పార్టీ కేంద్ర కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. తనపై నమ్మకంతో పదవికి ఎంపిక చేసిన అధినేత వై యస్ జగన్‌కు, కందుకూరు ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్‌కి, ఎంఎల్‌సి తూమాటి మాధవరావుకు, జిల్లా అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డికి, ఐటి వింగ్ రాష్ట్ర అధ్యక్షులు సునీల్ పోసింరెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పూసపాటికి పలువురు అభినందనలు తెలిపారు.



జగన్‌తో 'పూసపాటి'

డబుల్ రోడ్డుగా నిర్మాణం చేపట్టాలి

ప్రజాశక్తి-కోవూరు: సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ప్రజా సమస్యల సాధన కోసం 8 రోజు కోవూరు మండల కేంద్రం బజార్ సెంటర్లో కరపత్రాల ప్రచారం చేశారు. సాలు చింతల సెంటర్ నుంచి కోవూరు ,వరకు డబుల్ రోడ్డు నిర్మాణం చేయాలని కోరుతూ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గండవరపు శేషయ్య మాట్లాడుతూ నెల్లూరుకు కూత వేటు దూరంలో కోవూరు పట్టణం ఉందన్నారు. వివిధ గ్రామ పంచాయతీ ప్రజలు రాకపోకలు నిరంతరం ప్రయాణం సాగిస్తున్నారన్నారు. ప్రజల ఆరోగ్య ,కుటుంబ అవసరాల నిమిత్తం ప్రతి ఇంటిలో వాహనాలు ఉండటం వల్ల ప్రయాణం రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. నిరంతరం కోవూరు కేంద్రంగా కోర్టులు ప్రభుత్వ ఆఫీసులు ఉన్నందున పాటూరు ,యల్లాయపాలెం, గుమ్మళ్లదిబ్బ ,కోవూరు, పోతిరెడ్డి పాలెం, స్టౌబీడి కాలనీ, సాలుచింతల వరకు రాకపోకలకు నిరంతరం ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ప్రజల అభిప్రాయం మేరకు సాలు చింతల నుంచి కోవూరు వరకు రహదారి నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో స్థానిక నేతలు షేక్ అఫ్రోజ్, గండవరపు సురేష్, సర్దార్ అహ్మద్, వూటుకూరు వెంకటరమణయ్య, ఎజ్దానీ, సుబ్బారావు, చాన్‌బాషా, తదితరులు పాల్గొన్నారు.


కోవూరులో

ప్రజాశక్తి-కావలి.: పట్టణంలో 36వ వార్డు పెంకుల ఫ్యాక్టరీ స్ట్రీట్, సమాధుల స్ట్రీట్, చెరువు కట్ట సంఘం ప్రాంతాలలో శనివారం ప్రజా చైతన్య యాత్ర జరిగింది.సిపిఎం నాయకులు అక్కడ ప్రజలను అడిగి, వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రజలు తెలియజేస్తూ కరెంటు బిల్లులు సగానికి సగం ఎక్కువ వచ్చాయని ఇంటి పన్నులు పెరిగి వచ్చాయన్నారు. నీటి పన్నులు 2000నుండి సుమారు 5వేలరూపాయల వరకు నీటి పన్నులు వచ్చాయన్నారు.ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ పెరిగిన కరెంటు ఛార్జీలు,ఇంటి పన్నులు, నీటి పన్నులు, అధిక ధరలు తగ్గించేంత వరకు పోరాడాలని పోరాడి సాధించుకోవాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శిపసుపు లేటి పెంచలయ్య, పట్టణ కమిటీ సభ్యులు వై.కృష్ణమోహన్, బి కృష్ణయ్య, మేడ వెంకటేశ్వరులు పాల్గొన్నారు.


కావలిలో

ప్రజాశక్తి-దుత్తలూరు: సిపిఎం ప్రజా చైతన్య యాత్రలో భాగంగా శనివారం దుత్తలూరు మండలం లోని తురక పల్లి,జంగలపల్లి గ్రామాలలో సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి గుజ్జులా మళ్లీ కార్జున ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తురకా పల్లి గ్రామంలో ఇల్ల స్థలాలు ,కాలని, ఉపాధి హామీ పనులలో పేద ప్రజలకు జరుగుతున్నటువంటి అన్యాయం గురించి విచారణ చేపట్టారు .అనంతరం ఆ గ్రామాల ప్రజల తో మాట్లాడి గ్రామంలో ఎస్టీలకు తాగు నీరు,కాలనీలు సిమెంట్ రోడ్లు లేవని ఆ కాలని వాసుల ప్రజా చైతన్య యాత్ర బృందానికి తెలియజేశారు.కార్యక్రమంలో నెలటూరి సింహాద్రి, బైరవరం పంచాయితీ శాఖ కార్యదర్శి పచ్చవ వెంకటేశ్వర్లు మండల రైతు సంఘం కార్యదర్శి పాల్గొన్నారు.


దుత్తలూరులో

ధాన్యం కొనుగోలు కేంద్రంలో పరిశీలన

ప్రజాశక్తి-సంగం: స్థానిక సొసైటీలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పౌరసరఫరాల సంస్థ రాష్ట్ర డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి పరిశీలించారు.తొలుత ఆయనకు స్థానిక టీడీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు.అనంతరం ధాన్యం కొనుగోలు కేంద్రంలోని సమస్యల గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు.రైతులు సమస్యలను ఆయనకు వివరించారు.కొనుగోలు కేంద్రంలోని సమస్యలన్నీ ఉన్నతాధికారులతో మాట్లాడి సత్వరమే పరిష్కరిస్తానని రైతులకు హామీ ఇచ్చారు. రైతులు ధాన్యం అమ్మిన 24 గంటల్లోనే అకౌంట్లో నగదు జమవు తుందని పేర్కొన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కల్లాల్లో నుండే ధాన్యం కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు.రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నామని తెలియజేశారు. కార్యక్రమంలో సివిల్ సప్లయ్ అధికారులు, టీడీపి మండల అధ్యక్షులు శ్రీనివాసులు యాదవ్, టిడిపి నాయకులు బాణా శ్రీనివాసులురెడ్డి, పట్టాభిరామిరెడ్డి, సొసైటి సిఈఓ దస్తగిరి పాల్గొన్నారు.

ఇఒపిఆర్‌డి, ఇఒలపై విచారణ జరపాలి

ప్రజాశక్తి-కోవూరు: కోవూరు మండలానికి సంబంధించి ఇఒపిఆర్‌డి, కోవూరు పంచాయతీ కార్యదర్శి చేస్తున్న అక్రమాలపై తక్షణమే జిల్లా అధికారులు విచారణ జరిపించాలని వ్యవసాయ సలహా మండలి మాజీ అధ్యక్షుడు నిరంజన్‌బాబురెడ్డి, మండల పార్టీ కన్వీనర్ అనూప్‌రెడ్డిలు డిమాండ్ చేశారు. కోవూరులోని వైసీపీ కార్యాలయంలో శనివారం కోవూరు పంచాయతీకి సంబంధించిన వార్డు సభ్యులు, జెడ్‌పిటిసి సభ్యులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈఓపీఆర్డీ, కోవూరు కార్యదర్శి కలిసి ఒక ముఠాగా ఏర్పడి ఫోర్జరీ సంతకాలతో ఆకాశ రామన్న ఉత్తరాలతో మండలంలోని అన్ని పంచాయతీల ఈవోలపై ఉత్తరాలు రాస్తున్నారన్నారు. వెంటనే ఈవోపీఆర్డీ తననే విచారణ అధికారిగా నియమించారని, ప్రతి పంచాయతీకి వస్తూ భారీగా బలవంతపు వసూళ్లు చేస్తున్నారని పేర్కొన్నారు. కలెక్టర్. డీపీఓల కార్యాలయాల్లో మా మనుషులు ఉన్నారని, మమ్మల్ని ఎవరూ ఏమీ చేయలేరని వీరిరువురు బహిరంగంగా సవాళ్లు చేస్తున్నారన్నారు. ఇటువంటి అక్రమార్కులను కలెక్టర్, డీపీఓ సస్పెండ్ చేసి వారిపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. పంచాయతీ సమావేశాల అజెండాలో పనులకు సంబంధించి అమౌంట్ వేయకుండా కోవూరు ఈఓ సమావేశాలు నిర్వహిస్తున్నారని, వీటిని వైసీపీ వార్డు సభ్యులు బాయకాడ్ చేశారన్నారు. సమావేశంలో జెడ్పీటీసీ సభ్యులు శ్రీలత, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నరసింహులురెడ్డి, ఎంపీటీసీ సభ్యులు తలపల వేణు, వార్డు సభ్యులు శ్రీనివాసులు, సుప్రజ రేణుకమ్మ, కళ్యాణి, నాగలక్ష్మి, సుశీల, వజ్రమ్మ, తదితరులు ఉన్నారు.

శ్మశానాన్ని ఆక్రమిస్తే ఉపేక్షించం

ప్రజాశక్తి-ఇందుకూరుపేట: పేదలకు సంబంధించిన శ్మశాన వాటికను ఆక్రమిస్తే ఉపేక్షించేది లేదని అలాంటి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు టీవీవి ప్రసాద్ డిమాండ్ చేశారు. మండలంలోని కొరుటూరు గిరిజనులకు సంబంధించిన శ్మశాన వాటిక ఆక్రమణకు గురైందని వార్త కథనాలు రావడంతో ఆయన సిపిఎం నేతలతో కలిసి సంఘటనా స్థలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గిరిజనులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజనులకు సంబంధించిన శ్మశాన వాటికను ఆక్రమించాలని చూడడం దారుణమన్నారు. సుమారు 40 సంవత్సరాల నుండి గిరిజనులు ఈ శ్మశాన వాటికను వినియోగించుకుంటున్న నేపథ్యంలో కొందరు అవినీతి పరులు రెవెన్యూ అధికారులతో చేతులు కలిపి గిరిజనుల శ్మశాన వాటికను కూడా వదలకుండా ఆక్రమించాలని చూడడం అన్యాయమన్నారు. ఇదిఏంటని ప్రశ్నించిన గిరిజనులపై దాడికి పాల్పడుతూ, దుర్భాషలాడుతూ బెదిరిస్తున్న సోమరాజు పల్లి సర్వేయర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సదరు సర్వేయర్ పై ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఉన్నతాధికారులను కోరారు. న్యాయం జరగని పక్షంలో అవసరమైతే సిపిఎం ఆధ్వర్యంలో గిరిజనులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మైపాటి కోటేశ్వరరావు, చీమకుర్తి రామిరెడ్డి, వెన్ను వేణు, మనోహర్, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.



బంగారు నగలు అప్పగింత

ప్రజాశక్తి-కావలి: తిరుపతి నుండి విజయవాడకు వెళుతున్న ఆటోనగర్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సులో నెల్లూరు వరకు ప్రయాణించిన ఒక మహిళ తన పర్సును సీట్లో పెట్టి,మరచి వెళ్లిపోయింది. అది గమనించిన కావలికి చెందిన యనమల తారక్ (రాము ఆర్ట్స్,వడ్డీపాలెం,కావలి) సదరు పర్సును ఆ బస్సు డ్రైవర్ డి రవి కు ఇచ్చాడు. బస్సు కావలి కి చేరిన పిదప ఇద్దరు కలసి కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసు లకు అందజేశారు. డిపోమేనేజర్ వారి సమక్షంలో పర్సును తెరిచి చూడగా,అందులో విలువైన రెండు బంగారు దండలు, ఒక ఉంగరం, 6వేల రూపాయలు నగదు ఉన్నాయి. పర్సులోని ఆధారాలను బట్టి ప్రయాణికురాలిని గుర్తించి, ఆమెతో ఫోన్ లో మాట్లాడి, ఆమెకు కావలి రెండవ పట్టణంలో కానిస్టేబుల్ గా పని చేస్తున్న తిరుపతిస్వామి ద్వారా చేర్పించారు . ఈ సందర్భంగా నిజాయతీతో ఎంతో విలువైన బంగారు నగలు ఉన్న పర్సును తమకు అప్పగించి ప్రయాణికురాలికి అందజేయడానికి సహకరించిన యనమల తారక్ , బస్సు డ్రైవర్ డి రవి లను కావలి డిపో మేనేజర్ రాపూరుశ్రీనివాసులు అభినందించారు.



ప్లాస్టిక్‌తో పర్యావరణానికి ముప్పు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

పర్యావరణానికి పెను ముప్పు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ అని, దానిని నివారించేందుకు ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఆత్మకూరు ఎంపీడీఓ ఐజాక్ ప్రవీణ్ పేర్కొన్నారు. మండలంలోని వాసిలి గ్రామంలో స్వచ్ఛాంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి 3వ శనివారం అన్ని గ్రామ పంచాయతీలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ చెలికా రమా, పంచాయతీ కార్యదర్శులు, సచివా లయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : రాష్ట్ర ప్రభుత్వం పిలుపుమేరకు ప్రతి నెలా మూడవ శనివారం "స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రా " కార్యక్ర మాన్ని నిర్వహిస్తున్నట్లు బుచ్చిరెడ్డి పాలెం మండల అభివృద్ధి అధికారి శ్రీహరి అన్నారు.స్థానిక మండలం రేబాల గ్రామంలో "స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రా " కార్యక్రమం శనివారం నిర్వహించగా ముఖ్యఅతిథిగా జిల్లా పరిషత్ సీఈఓ ఎం రమాదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామసభ నిర్వహించి ప్లాస్టిక్ వల్ల కలుగుతున్న అనర్థాలను ప్రజలకు ఆమె తెలియజేశారు.అనంతరం కార్యక్రమంలో సర్పంచ్ భాగ్యలక్ష్మి, ఎంపీపీ శ్రీనివాసులు, వివో పి ఆర్ డి నారాయణరెడ్డి, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం: పట్టణాన్ని ప్లాస్టిక్ ను నిర్మూలించే సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నగర పంచాయతీ చైర్ పర్సన్ మోర్ల సుప్రజా పిలుపునిచ్చారు.స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ ను పురస్కరించుకొని బుచ్చిరెడ్డి పాలెం పట్టణంలో నగర పంచాయతీ కమిషనర్ బాలకృష్ణ ఆధ్వ ర్యంలో శనివారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లా డుతూ మన రాష్ట్రాన్ని దేశంలోనే పరిశుభ్రతలో ప్రథమ స్థానంలో ఉంచేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వచ్ఛ ఆంధ్ర– స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని తల పెట్టారన్నారు. పరిశుభ్రత ఉన్నచోటే ఆరోగ్యం కూడా ఉంటుందని మన చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రపరచుకోవాలని ఆమె తెలియజేశారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేద్దామన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు తాళ్ళ వైష్ణవి, బెలూం మల్లారెడ్డి, కోటంరెడ్డి లలితమ్మ, కత్తి శ్రీదేవి, ఏఈ వెంకటేష్, మెప్మా సిఐఒ నర్మదా, మున్సిపల్ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, పాల్గొన్నారు.


ఆత్మకూరులో

ప్రజాశక్తి-కావలి: స్వచ్ఛాంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం కావలి నియోజక వర్గ శాసన సభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ఆదేశాలతో కావలి పురపాలక సంఘ కమిషనరు జి. శ్రావణ్ కుమార్ ఆధ్వ ర్యంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పై ప్రజలకు అవగాహన కార్యక్రమంలో ప్లాస్టిక్ భూతం వేషధారణతో ర్యాలీ నిర్వహించారు.

ప్రజాశక్తి-ఉదయగిరి: అందరి ఐక్యతతో ప్లాస్టిక్ రహిత సమాజం ను తీర్చి దిద్దుదామని మండల అభివృద్ధి అధికారి అప్పాజీ తెలిపారు. ఈసందర్భంగా శనివారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం నుండి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ స్వేచ్ఛ ఆంధ్ర స్వేచ్ఛ దివాస్ ముఖ్య ఉద్దేశం ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు నిర్వహిస్తున్నమని తెలిపారు.

ప్రజాశక్తి-మర్రిపాడు: మండలం ఖాదర్పూర్ లో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి కిషోర్ మాట్లాడుతూ ఎక్కువ శాతం ప్రజలు ప్లాస్టిక్ వాడుతున్నార ని ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలపై ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతారన్నారు. ప్లాస్టిక్ నిషేధం పై అవగాహన కార్యక్ర మాలు పెద్ద ఎత్తున నిర్వహించాలని అదే విధంగా ప్రతి ఒక్కరూ క్లాత్ బ్యాగులను ఉపయోగించాలని తెలిపారు.

ప్రజాశక్తి-ఎఎస్‌పేట: మండలంలోనిపంచాయతీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతినెలా మూడవ శనివారం చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర అవగాహన కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రసన్నకుమారి పాల్గొ న్నారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ...సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం అనే అంశంపై ప్రజలకు అవగాహన కల్పించడమైనది.

ప్రజాశక్తి-వింజమూరు: :ఉదయగిరి నియోజకవర్గం ప్లాస్టిక్ రహిత నియోజకవర్గం గా తీర్చిదిద్దుదామని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పిలుపునిచ్చారు. శనివారం వింజమూరు లోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు, మండల అధికారులు స్థానిక నాయకులతో కలిసి స్వేచ్ఛ ఆంధ్ర– స్వచ్ఛ దివస్ ర్యాలీలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.స్థానికహై స్కూల్ నుంచి పాత బస్టాండ్ సెంటర్ వరకు ప్లాస్టిక్ నిషేధంపై నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వింజమూరు పంచాయతీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో సిఎం నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు నిర్వహిస్తున్నామని తెలిపారు. సింగల్ యూస్ ప్లాస్టిక్ వలన కలిగే అనర్థాలపై ప్రజలు తెలుసుకోవాలన్నారు. నియోజక వర్గంలోని అన్ని పంచాయతీలలో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ ప్లాస్టిక్ వాడకం నిషేధంపై అవగాహన కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించాలని తెలిపారు. ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రజలందరూ తోడ్పాటును అందించాలన్నారు. ప్రతి ఒక్కరూ క్లాత్ బ్యాగులను ఉపయోగించాలని తెలిపారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి, గూడా నరసారెడ్డి, చల్లా వెంకటేశ్వర్ల యాదవ్, ఎంపీడీఓ శ్రీనివాసులు రెడ్డి పంచాయతీ కార్యదర్శి శివకుమార్, ఎంఇఒ మధుసూదన్‌రెడ్డి సిడిపిఓ పద్మజ కుమారి ప్రధానో పాధ్యాయులు సిహెచ్ మాలకొండ రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

పర్యావరణానికి హాని కలిగిస్తున్న ప్లాస్టిక్ ను నిషేదిద్దామని, ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని ప్లాస్టిక్ నియంత్రణ ప్రతి ఒక్కరి బాధ్యతని ఆత్మకూరు ఆర్‌డిఒ భూమిరెడ్డి పావని పేర్కొన్నారు. ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయం నుంచి ప్లాస్టిక్ వాడకాన్ని నిషేదించాలంటూ నినదిస్తూ ఆత్మకూరు పట్టణంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఒక్కరూ పారిశుధ్యంపై దృష్టి సారించాలని, ప్రకృతిని కాపాడేందుకు అందరం సమిష్టిగా కృషి చేద్దామని పేర్కొన్నారు. .కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, వైస్ చైర్మన్ షేక్ సర్దార్, కమిషనర్ గంగా ప్రసాద్, పట్టణ టీడీపీ అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, టిడిపి రాష్ట్ర మహిళా కార్యదర్శి పులిమి శైలజా రెడ్డి, పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు , గొట్టి గుండాల బుజ్జి రెడ్డి, ఆత్మకూరు సిఐ గంగాధర్, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రాములు, ఇరిగేషన్ ఈఈ వెంకటేశ్వర్లు, ఎక్సైజ్ సీఐ రమణమ్మ, మున్సిపల్ కౌన్సిలర్లు శివకోటారెడ్డి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



క్రీడలతో మానసికోల్లాసం


ప్రజాశక్తి-కోవూరు :క్రీడలు దేహదారుఢ్యాన్ని పెంచడమే కాకుండా మానసికోల్లాసాన్ని కలిగిస్తా యని గ్రామ సర్పంచ్ లక్ష్మీకుమారి తెలిపారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలో శనివారం జై బీమ్ యూత్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి చెడుగుడు పోటీలను టీడీపీ సీనియర్ నాయకులు గూటూరు శ్రీధర్ నాయుడుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ఇటువంటి పోటీలు నిర్వహించడం వలన చురుకైన క్రీడాకారులు మట్టిలో మాణిక్యాలుగా వెలుగులోకి వచ్చే అవకాశం ఉందన్నారు. జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు పి. జాన్సన్ మాట్లాడుతూ జిల్లా స్థాయి చెడుగుడు పోటీలు నిర్వహిస్తున్నామన్నారు.

మహిళలకు ధన్యవాదాలు

ప్రజాశక్తి-కావలి: నెల్లూరు పార్లమెంటు కమిటీ అధ్యక్షులు, టీడ్కోచైర్మన్ వేములపాటి అజయ్ కుమార్ సారధ్యంలో కావలి బ్రిడ్జి సెంటర్ నుండి కారు, బస్సు లో శుక్రవారం పిఠాపురం బయల్దేరారు.వేములపాటి అజయ్ కు మార్ ఆధ్వర్యంలో వేదికకు ఒక కిలోమీటర్ ముందు నుండి భారీ ర్యాలీతో జయకేతనం సభకు చేరుకోవడం జరిగింది.

చిన్నారులకు బంగారు పతకాలు

ప్రజాశక్తి- కావలి: కృష్ణాజిల్లా కూచిపూడి అగ్రహారంలో ఈనెల 11 నుంచి 14వ తేదీ వరకు నిర్వహించిన శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్స వాలలో సాంస్కృతిక విభాగ ంలో ఎంపిక చేసిన వారిలో భాగంగా 14 వ తేదీన కావలికి చెందిన "జయం కూచిపూడి నాట్యాలయ" కార్యనిర్వా హకురాలు ఎం జమున ఆధ్వర్యంలో విద్యార్థి నులు బంగారు పత కాలు సాధించారు.ఆర్.సుహిత, ఆర్.మహిత, ఎస్.నిఖిత, పి.ఆరాధ్యలు అద్భుతమైన సంప్రదాయ కూచిపూడి నత్యాలను ప్రదర్శించి కేంద్ర సంగీత నాటక అకాడమీ మరియు హంస అవార్డు గ్రహీత,కళలారత్న నాట్యాచార్య శ్రీ వేదాంతం రాధేశ్యం చిన్నారులకు బంగారు పతకాలు, ప్రశంసా పత్రాలు అందజేసి,నాట్య గురువును సత్కరించారు.




బహుమతులు అందజేస్తున్న దృశ్యం

విద్యార్థులకు బహుమతులు

ప్రజాశక్తి-కావలి: కావలి ఆంధ్ర కేసరిఅప్పర్ ప్రైమరీ పాఠ శాలలో రత్నమ్మ ఫౌండేషన్ అధ్యక్షులు ఎంవి ఎన్ ప్రసాద్ రావు ఆధ్వర్యంలో ఆదివారం అమరజీవి శ్రీపొట్టిశ్రీరాములు124వ జయంతి నేపథ్యంలో మొదటిగా అయన చిత్రపటానికి పుష్పమాలను సమర్పించి నివాళులు అర్పించారు. పాఠశాల విద్యార్థులకు నిర్వహించి ప్రతిభా పాఠవ పోటీలలో విజేతలైన, విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా షేక్. ఖాదర్ బాషా పాల్గొని మాట్లాడారు.విద్యార్థులకు, ప్రతిభ పాఠవ పోటీలు, నిర్వహించి, సృజనాత్మక శక్తిని,పెంపొందిస్తు,ఎన్నో మంచి కార్యక్రమాలు చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో. గౌరవ అధ్యక్షులు షేక్. బాష, రత్నమ్మ ఫౌండేషన్ అధ్యక్షులు ఎంవి ఎన్ ప్రసాద్ రావు, అధ్యాపకులు, ఎన్.అనిల్ కుమార్, డి. మౌనిక, ఎన్. సాయి కుమారి, పి. మురాజ్, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పెన్నులు పంపిణీ.

ప్రజాశక్తి-బిట్రగుంట: బోగోలు మండలం విశ్వనాథరావుపేట గ్రామంలో ఉన్న ఎ,ఆర్, కె ఇంగ్లీష్ మీడియం పాఠశాలలోని పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు శనివారం అక్షయ ఉమెన్ అసోసియేషన్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ వ్యవస్థాపకురాలు బాల శైలజ ఆధ్వర్యంలో పాఠశాల కరస్పాండెంట్ జి ,హరిబాబు చేతుల మీదుగా పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులను అందజేశారు.కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు నిర్మల్ కుమార్, ఖదీర్, అర్చన, ఆధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

23న కూటమి ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

: నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిల ఆధ్వర్యంలో ఈ నెల 23న ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ సముదాయం ఎదురుగా ఉన్న ఇండోర్ స్టేడియం వద్ద ఎన్ డిఏ కూటమి ఆత్మీయసమావేశం నిర్వహిస్తున్నట్లు శనివారం మంత్రి ఆనం క్యాంపు కార్యాలయం నుండి ప్రకటన విడుదల చేశారు. ఆత్మీయ సమావేశంతో పాటు వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వికలాంగులకు ఉచితంగా ఎలక్ట్రికల్ ట్రైసైకిళ్లు అందజేత కార్యక్రమాన్ని నిర్వహిస్తారని తెలిపారు.. ఈ ఆత్మీయ సమావేశానికి ఎన్ డిఏ కూటమి నాయకులు, 2024 సార్వత్రిక ఎన్నికల్లో భారీ విజయానికి కృషి చేసిన కార్యకర్తలు, అభిమానులు ఆత్మీయ సమావేశానికి తప్పక హాజరుకావాలని కోరారు.


అవార్డు అందుకుంటున్న దృశ్యం

'చిలుమూరు'కు అవార్డు

ప్రజాశక్తి-కావలి:

నేషనల్ ఫౌండేషన్ ఫర్ ఎంటర్ ప్రెన్యూర్షిప్, కోయంబత్తూర్, తమిళనాడు, సంస్థ నిర్వహించిన గ్లోబల్ కంక్లేవ్ ఆన్ సస్టైనబుల్ డెవలప్మెంట్‌పై జరిగిన కార్యక్ర మం లో ఆచార్య చిలుమూరి శ్రీనివాసరావు శనివారం అవుట్ స్టాండింగ్ ఎడుకేటర్ అండ్ స్కాలర్ అనే అవార్డును అందుకున్నారు.వీరు గతంలో పీజీ సెంటర్ స్పెషల్ ఆఫీసర్ గా, ప్రిన్సిపల్ గా, టూరిజం మేనేజ్మెంట్ విభాగానికి, బిఓఎస్ చైర్మన్ గా ఉన్నారు.14 పుస్తకాలు ప్రచురించారు. వీరివి 39 పరిశోధనా పత్రంలు వివిధ జాతీయ అంతర్జాతీయ పత్రికలలో ముద్రించబడినవి.

రక్షణ చట్టంపై అవగాహన

ప్రజాశక్తి-కావలి

వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం పై ప్రజలకు అవగాహన కలిగించి, ఈ చట్టాన్ని పటిష్ఠంగా అమలు చేయాలని లోక్‌సత్తా ఉద్యమ సంస్థ రాష్ట్ర కమిటీ సభ్యుడు మాలకొండారెడ్డి అధికారులను కోరారు.. ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం మార్చి 15 న జరుగుతున్న సందర్భంగా వినియోగదారులందరు కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకూ రశీదు పొందాలని కోరారు. సమాజంలో ఎక్కడ చుసిన తూకాలలో తేడాలు కల్తీల జోరు ధరల్లో వ్యత్యాసం వల్లవిని యోగదారులు నిలువునా మోసపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-కావలి.

ఇటీవల కావలి పట్టణం, రైల్వే స్టేషన్ సమీపంలో కాపురం ఉంటున్న నిరుపేద మహిళ కోటేశ్వరి ఇల్లు అగ్ని ప్రమాదం కారణంగా పూర్తిగా కాలిపోయింది. వీరి కుటుంబాన్ని ఆదుకునేందుకు సంయుక్త సేవాసంస్థ ద్వారాదాతలు 12,500.రూ. శనివారం కోటేశ్వరి కుటుంబానికి అందజేశారు.



రైస్ మిల్లుల్లో తనిఖీ

ప్రజాశక్తి-దగదర్తి

రైస్ మిల్లలు రైతుల నుంచి అధికంగా ధాన్యాన్ని వసూలు చేస్తున్న సమాచారం అందడంతో వెంటనే తహశీల్దార్ పి కృష్ణ రైస్ మిల్లులను ఆకస్మింగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు ఆరుగాలాల పాటు కష్టపడి పండించిన పంటకు ప్రభుత్వం పుట్టికి 19,570 రూపాయలు ఇస్తుందని తెలిపారు అందుకోసంగా రైతులు పండించిన పంటను ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఉన్నారన్నారు. ధాన్యాన్ని నేరుగా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రం ద్వారా ట్యాగైన మిల్లులకు రైతులు ధాన్యాన్ని తరలించాలని తెలిపారు. కార్యక్రమంలో ఆర్ ఐ శివకుమార్, విఆర్ఓ బాలనాగమ్మ, గౌతమ్ గణేష్, పి శ్రీనివా సులు పాల్గొన్నారు.

ముగిసిన ఇంటర్మీడియట్ పరీక్షలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఈ నెల 1వ తేదీన ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలు శనివారంతో ప్రశాంతంగా ముగిశాయి. ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో బిఎస్ఆర్ కళాశాల, ప్రభుత్వ కళాశాల, ప్రియదర్శిని కళాశాల కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాలలో పలు కళాశాలలకు చెందిన విద్యార్థులు పరీక్షలు రాశారు.

శనివారం పరీక్షలు ముగియడంతో ఉత్సాహంగా విద్యార్థులు కేంద్రాల నుండి ఇళ్లకు చేరుకున్నారు. 15 రోజుల పాటు కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘట నలు జరగకుండా ఆత్మకూరు సిఐ గంగాధర్ రావు పర్యవేక్షణలో 144 సెక్షన్ అమలు చేసి ప్రశాంతంగా పరీక్షలు జరిగేలా చూశారు.

బ్రహ్మోత్సవాల్లో అపశృతి.

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం కొండ బిట్రగుంట గ్రామంలో ఈ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయం బ్రహ్మోత్సవాల్లో అపశృతి చోటు చేసుకుంది. ఆలయ కార్యనిర్వాహణ అధికారి అరవ రాధాకష్ణ అత్యుత్సాహం నిర్లక్ష్య వైఖరి కారణంగా భక్తుల మనోభావాలు దెబ్బతింటున్నాయి .అనేక సంవత్స రాలుగా జరుగుతున్నటువంటి శ్రీవారి రథం ఒరిగింది.

మహారాజశ్రీ గూడూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ వారి కోర్టులో
I.A.No. 429/2020
O.S.No. 48/2018

కామిశెట్టి చైతన్య కృష్ణా ...పిటిషనరు/వాది

Vs.

1. బండి నరసయ్య తండ్రి పెదనరసయ్య
2. బండి మల్లికార్జున తండ్రి నరసయ్య
3. నలగుండ్ల సుజీత భర్త వెంకయ్య
4. బండి మధు తండ్రి నరసయ్య

...రెస్పాండెంట్స్/ప్రతివాదులు

నోటీసు

పై దావాలో పిటిషనరు ఫైనల్ డిక్రీ కొరకు పిటిషన్ దాఖలు చేసికొని యున్నందున, మీకు ప్రతివాదులు నోటీసు నిమిత్తం 4.4.2025 ఉదయం 10:30 గంIIలకు మీరుగానీ, మీ తరపు వకీలు గానీ కోర్టుకు హాజరై ఎలాంటి ఆక్షేపణలుయున్న తెలియజేయుకోవలసినది. లేని యెడల మీ పరోక్షమున ఎక్స్‌పార్టీ ఉత్తర్వులు జారీ చేయబడును.

ఇట్లు,
కె.రజనీకాంతరెడ్డి, బి.కాం, బి.యల్.
వాది తరపు న్యాయవాది, గూడూరు.

దావాసమను

ఒంగోలు 3వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
O.S.No. 36/2016

చీమలమర్రి శ్రీరామమూర్తి, వగైరాలు - వాదులు
వర్సెస్
చీమలమర్రి కృష్ణ ప్రసాద్, వగైరా - ప్రతివాదులు

To,
D29). **Sk.Sajid Ahmad,**
S/o **Sk. Khaleel Ahmad,** 34 years, Muslim, R/o Visavalettipadu Village, Nellore Rural Mandal, Gollapalem, Nellore District.

యి నంబరులోని వాదులు షెద్యూలు దావా ఆస్తులను బాగా పంపిణీ చేయవలసిందిగా కోరుచూ మీ వగైరాలపై దావా చేయగా మీ నోటీసు నిమిత్తం **తేది: 24.03.2025** కి వాయిదా వేసినారు కావున వాయిదా రోజున మీరు స్వయంగా గాని అడ్వకేట్ గారి ద్వారా గాని పై కోర్టులో **ఉదయం 10:30** కి హాజరై మీ గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను లేనియెడల మీ పరోక్షముందు తీర్మానించబడునని తెలియజేయడమైనది.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
వాయిదా తేది 24.03.2025

ఇట్లు
చీమలమర్రి వెంకట సుబ్రహ్మణ్య రవీంద్రకుమార్
Plaintiff-2

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE : GUDUR
H.M.O.P.No. 31 / 2021

Mocherla Sushma - Petitioner
Vs
Mocherla Siva Reddy - Respondent

Notice

To,
Mocherla Siva Reddy,
S/o **Sreenivasulu Reddy,** Door No.24-2-493, Opp: Krishna Agency, Opp: Kasturidevi School, Dargamitta, Nellore City, SPSR Nellore District.

పై నెంబరున పిటిషనరు మీ నుండి విడాకులు కోరుతూ పై తెలిపిన కోర్టులో మీపై పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే16-04-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టు లో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

వేళ్ళ ఉపేంద్ర రావు, బి.కాం., బి.ఎల్.,
పిటిషనరు తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **93471 06262**

In The Court of The Principal Senior Civil Judge : Nellore.
I.A.No. 256 / 2024
O.S.No. 2 / 2020

Gudur Suseelamma
and 2 others - Ptitioners / Plaintiffs
Vs
1. Damavarapu Rama Chandraiah
and 6 others - Respondents / Defendants

Notice

To,
R2. Damavarapu Syama Sundar,
S/o **Rama Chandraiah,** D.No.27/10/402, Rayappapalem, Near Modern School, Saraswathi Nagar, Nellore Bit-2, SPSR Nellore Dist.
R7. Damavarapu Mahesh Babu,
S/o **Vijaya Krishna,** D.No.27/10/402, Rayappapalem, Near Modern School, Saraswathi Nagar, Nellore Bit-2, SPSR Nellore Dist.

పై నెంబరు కేసులో పిటిషనర్లు / వాదులు పై వారి కోర్టులో కమిషనర్ అపాయింట్‌మెంట్ కొరకు I.A.No.256/ 2024 పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే26-03-2025** దిన వాయిదా ఉన్నది. ఆరోజు **ఉదయం 10.30 గంIIలకు** మీరు స్వయంగా గాని వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

మిరియాల శ్రీనివాసులు, B.Com., B.L.,
పిటిషనర్లు / వాది తరపు న్యాయవాది, కోవూరు.

In The Court of The 1st Addl. Junior Civil Judge : Nellore
O.S.No. 521 / 2018

M/s.Corporation Bank, Rep.by its Branch Manager, Muthukur Branch, SPSR Nellore District. - Plaintiff
Vs
Doddarapu Jaya Srinivasulu - Defendant

Notice to Defendant

Doddarapu Jaya Srinivasulu,
S/o **D. Anjaneyulu,** residing at 1-3, Narikellapalli Village and Post, Muthukur Mandalam, SPSR Nellore District.

పై నెంబరు కేసులో వాది మీమీద బ్యాంక్ లోన్ బాకీ రాబట్టుకొనుటకు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే25-3-2025ది**న వాయిదా ఉన్నది. ఆరోజు **ఉదయం 10.30 గంIIలకు** మీరు స్వయంగా గాని వకీలు ద్వారా గాని హాజరై మీఆక్షేపణలు తెలుపుకొన వలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

దామిశెట్టి సుభాషిణి, M.A., L.L.M., P.hd.,
వాది తరపు న్యాయవాది, నెల్లూరు.

In The Court of The Principal Senior Civil Judge : Nellore
O.S.No. 25 / 2024

1. Polamreddy Tulasamma
and 2 others - Plaintiffs
Vs
1. Polamreddy Ramachandra Reddy
and 6 others - Defendants

Notice

To,
D3. Polamreddy Deepthi Kiran,
S/o **Prabhakar Reddy,** Residing at Old Door No.27-2-337, New Door No.27-5-654, A.C. Nagar, Nellore Town, SPSR Nellore District.
D4. Polamreddy Tej Kiran,
S/o **Prabhakar Reddy,** Residing at Old Door No.27-2-337, New Door No.27-5-654, A.C. Nagar, Nellore Town, SPSR Nellore District.

పై నెంబరు కేసులో వాదులు మీ మీద దావా దాఖలుచేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే25-4-2025ది**న వాయిదా ఉన్నది. ఆరోజు **ఉదయం 10.30 గంIIలకు** మీరు స్వయంగా గాని వకీలు ద్వారా గాని హాజరై మీఆక్షేపణలు తెలుపుకొన వలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

రామిరెడ్డి రోజారెడ్డి,
వాదుల తరపు న్యాయవాది, నెల్లూరు.

జెడ్‌పి హైస్కూల్లో పరిశీలన

ప్రజాశక్తి-సంగం: స్థానిక జెడ్‌పి హైస్కూల్‌ను డిఇఒ బాలాజీ రావు సందర్శి ంచి..పదో తరగతి విద్యార్థు లతో మాట్లా డారు. ఎటువంటి భయాందోళన లేకుండా పరీక్షలు రాయాలని సూచించారు .అనంతరం హాల్ టికెట్లు పంపిణీ చేశారు . పదో తరగతి పరీక్షా కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ జిల్లాలో 174 పరీక్షా కేంద్రాలలో 33,434 మంది పదో తరగతి విద్యార్థులు పరీక్ష లకు హాజరవుతారని స్పష్టం చేశారు.పరీక్షా కేంద్రాలలో పరీక్షలు రాసే సమయంలో విద్యుత్ అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకు న్నామన్నారు.పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్నీ చర్యలు చేపట్టామని పేర్కొన్నారు.